క్లుప్తంగా

నాణ్యమైన ఆహారం అందించాలి

నల్లగొండ టౌన్ : ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు రవీందర్, తక్కెళ్లపల్లి శ్యామ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న హన్మంతు

చిట్యాల : ది చిట్యాల రైస్ మిల్లర్స్ లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం అసోసియేషన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తేరటుపల్లి హన్మంతు, అధ్యక్షుడిగా వేలుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా పందిరి రమేష్, కోశాధికారిగా వేలుపల్లి రమేష్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. అనంతరం అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని గౌరవాధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ వనపర్తి వెంకటేశ్వర్లు, వేలుపల్లి శంకరయ్య, పోలా పెద్దయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, కౌన్సిలర్లు జడల పూలమ్మ చినమల్లయ్య, పందిరి గీతారమేష్, రెముడాల లింగస్వామి, సత్తిరెడ్డి, శీలా రాజయ్య, జగిని వెంకన్న పాల్గొన్నారు.

శ్మశానవాటిక కేటాయించాలి

నకిరేకల్ : పట్టణంలోని తిప్పర్తి రోడ్డులో దళితులు వినియోగిస్తున్న శ్మశానవాటిక స్థలాన్ని ప్రైవేటు వారికి కేటాయించడం ఎంత వరకు సమంజసమని టీపీసీసీ నేత దైద రవీందర్ ప్రశ్నించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల శ్మశానవాటికే దళితులకే కేటాయించాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. కౌన్సిలర్ దైద స్వప్న, రవీందర్‌రెడ్డి, నరసింహారెడ్డి, యూసఫ్, రాజశేఖర్, మహేష్, నక్షత్, సైదులు, రమాకాంత్, భాస్కర్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకిరేకల్ : నకిరేకల్ పట్టణంలో 11 కేవీ విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలకు తాకుతున్నందున వాటిని తొలగించేందుకు గురువారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు వీటీ కాలనీ, కాటమయ్య బజార్, రహ్మత్‌నగర్, సంతోష్‌నగర్, మూసీరోడ్డు, డాక్టర్స్‌కాలనీ, శివాజీ నగర్, సూర్యనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయి గణేష్ తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బేత వెంకటేష్‌యాదవ్



మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేత వెంకటేష్‌యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వెంకటేష్‌యాదవ్‌కు బుధవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

విద్యాశాఖ మంత్రికి వినతి

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి విద్యార్థి సంఘం నాయకుడు పల్లపు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిట్యాల ఇన్‌చార్జ్ ఎంఈఓను తొలగించాలని కోరారు. వడ్డగాని వెంకన్న, బాలకృష్ణగౌడ్, రాంబాబు, హరికృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం

మర్రిగూడ : మర్రిగూడ పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్యపై అవిశ్వాస తీర్మాన సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ శ్రీనివాస్ తెలిపారు. స్థానికంగా ఆయన మాట్లాడుతూ జూలై 10న జిల్లా సహకార సంఘం కార్యాలయంలో ఏడుగురు డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేశారని పేర్కొన్నారు. అధికారులు గురువారం అవిశ్వాస తీర్మాన సమావేశానికి హాజరు కావాలని, చైర్మన్‌తోపాటు 12మంది డైరెక్టర్లకు నోటీసులు అందజేసినట్లు తెలిపారు.

అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

నల్లగొండ టౌన్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలను నిర్వహిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి అన్నారు. బుధవారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, శంకర్, లక్ష్మణ్, సైదానాయక్, వెంకటేశ్, రమేష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా హరితహారం

- మునుగోడు మండలంలో లక్షా 86 వేల మొక్కలు నాటడం లక్ష్యం
- ఇప్పటివరకు 64 శాతం పూర్తి


కొంపల్లిలో రోడ్డు పక్కన మొక్కలు నాటేందుకు గుంతలు తీయిస్తున్న అధికారులు

మునుగోడు: రోజురోజుకూ వాతావరణంలో పెరుగుతున్న కాలుష్యంతోపాటు, సకాలంలో వర్షాలు కురవకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందుకు కారణం అటవీ శాతం తగ్గిపోవడమేనని గుర్తించిన ప్రభుత్వం విరివిగా మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతోపాటు ప్రజలను భాగస్వాములను చేస్తూ హరితహారం కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో, రోడ్ల వెంట ముమ్మరంగా మొక్కలు నాటుతున్నారు.

నర్సరీకి 10 వేల చొప్పున మొక్కలు..

మునుగోడు మండలవ్యాప్తంగా ఉన్న 27 గ్రామాల్లో 8వ విడత హరితహారంలో మొత్తం లక్షా 86 వేల మొక్కలు నాటాలని అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించారు. అందుకోసం మండలవ్యాప్తంగా 27 గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటుచేసి ప్రతి నర్సరీలో 10వేల చొప్పున మొత్తం 2 లక్షల 70వేల మొక్కలు పెంచారు. కానీ అందులో 90 శాతం మొక్కలు బతకడంతో ప్రస్తుతం మండలంలో ప్రతి గ్రామంలోని ఇంటికి 6 చొప్పున 74 వేల మొక్కలు పంపిణీ చేసి నాటించారు. ప్రధానంగా పండ్ల, పూల మొక్కలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. 18 వేల మొక్కలను రోడ్లకు ఇరువైపులా నాటించారు. పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనంతోపాటు రైతుల గట్ల వెంట 20 వేల మొక్కలు నాటించారు. మిగిలిన మొక్కలను గతంలో పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనాల్లో చనిపోయిన మొక్కల స్థానంలో నాటేందుకు సిద్ధం చేశారు. మిగిలిన మొక్కలను రైతుల తోటల్లో, గట్ల వెంట నాటాల్సి ఉంది. ఇప్పటివరకు అధికారులు మండల వ్యాప్తంగా దాదాపు 64 శాతం మొక్కలు నాటించడం పూర్తిచేశారు. మిగిలిన 40 శాతం మొక్కలను వారంలోపు నాటేలా ఏర్పాట్లు చేస్తున్నారు. హరితహారంలో గుంతలు తవ్వి మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ కూలీలను వినియోగిస్తున్నారు.

ప్రజలందరూ సహకరించాలి



హరితహారంలో భాగంగా గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను బతికించేందుకు ప్రజలందరూ సహకరించాలి. మా కృషికి తోడు ప్రజల సహకారం ఉండాలి. ఇప్పటికే 64 శాతం మొక్కలు నాటించాం. మిగిలిన మొక్కలను ఆగస్టు మొదటి వారం లోపు పూర్తిగా నాటిస్తాం.

– ఆర్. భాస్కర్ గౌడ్, మునుగోడు ఎంపీడీఓ

టెక్నాలజీ ఉపయోగించి బోధన చేయాలి

- కలెక్టర్ కర్ణన్


తొలిమెట్టు కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ : ఉపాధ్యాయులు మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీ ఉపయోగించి బోధన చేయాలని కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. బుధవారం డైట్‌లో నల్లగొండ, తిప్పర్తి మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు నిర్వహించిన ఎఫ్‌ఎల్‌ఎన్ (తొలిమెట్టు) శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో బోధన అభ్యాసన కార్యక్రమాలు, తొలిమెట్టు కార్యక్రమానికి ముందు, తర్వాత ఏవిధంగా నిర్వహిస్తున్నారు అనే విషయాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఒక ప్రభుత్వ ఉద్యోగి ఒక శాఖలో పనిచేస్తే ఆ శాఖ అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థోమత లేని కారణంగా చాలామంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారని కులమతాలకు అతీతంగా విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అప్పుడే ఉపాధ్యాయులకు గౌరవం దక్కుతుందని చెప్పారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుని బోధనలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తోందన్నారు. సమాజానికి మంచి పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. డీఈఓ బొల్లారం భిక్షపతి మాట్లాడుతూ పాఠశాలల్లో తరగతులవారీగా విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా పటిష్టమైన ప్రణాళికలు రూపొందించుకుని వాటిని సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నామన్నారు. జిల్లాలో 32 మండలాల్లో 6 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ తర్వాత విద్యార్థులకు సరఫరా చేసిన వర్క్ బుక్‌ల ద్వారా బోధన చేస్తూ విద్యార్థులను నిరంతరం మూల్యాంకనం చేస్తూనే ఉపాధ్యాయులు కూడా స్వీయ మూల్యాంకనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఆర్. రామచంద్రయ్య, కోర్స్ డైరెక్టర్ కత్తుల అరుంధతి, నల్లగొండ కోర్స్ డైరెక్టర్ ఉమామహేశ్వరాచారి, నోడల్ ఆఫీసర్ సుశీల, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

తొలి మెట్టు శిక్షణ ప్రారంభం

నకిరేకల్ : ఉపాధ్యాయులు నూతన వరవడి అనుసరిస్తూ విద్యాబోధన సాగించాలని మండల విద్యాధికారి మేకల నాగయ్య సూచించారు. నకిరేకల్ జెడ్పీ బాలికల హైస్కూల్‌లో తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా ఆరు రోజుల పాటు జరగనున్న ఉపాధ్యాయుల శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంలు పోతుల గోపాల్, ఉషారాణి, శిక్షణ రీసోర్స్ పర్సన్లు ఎంఎ ఖరీం, తాటి పాముల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని దుగినవెల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులకు తొలిమెట్టు మండల స్థాయి 2వ విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు తెలుగు సబ్జెక్ట్‌పై శిక్షణ డైరెక్టర్, అయిటిపాముల హెచ్‌ఎస్ హెచ్‌ఎం వై శంకరయ్య ఉపాధ్యాయులకు బోధనలో మెళకువలు వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ కె రాధిక, నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని కోర్స్ డైరెక్టర్, మండల నోడల్ ఆఫీసర్ సీహెచ్. నర్సింగరావు ప్రారంభించారు. 8వ తేదీ వరకు వివిధ సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. మొదటి రోజు ఉపాధ్యాయులకు తెలుగు సబ్జెక్టు బోధన సోపానాలపై ఆర్పీలు బి.యాదయ్య, జి.అశోక్‌రెడ్డి శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిశీలకులు టి.వెంకటేశ్వర్‌రెడ్డి, పి.సరిత పరిశీలించారు. కోర్స్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ గోగికార్ మాధవి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


లచ్చిరెడ్డి, ఎస్‌ఐ

నాంపల్లి : నాంపల్లి ఎస్‌ఐగా కె.లచ్చిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ వన్‌టౌన్ ఎస్‌ఐగా పనిచేసిన ఆయన బదిలీపై నాంపల్లికి వచ్చారు. నాంపల్లిలో పనిచేసిన నాగరాజు బదిలీపై నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐగా వెళ్లారు.

టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం


సెంటర్‌ను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ కవిత

నల్లగొండ టౌన్ : మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 48వ వార్డు కమ్యూనిటీ హాల్‌లో టైలరింగ్, బ్యూటీషియన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని బుధవారం వార్డు కౌన్సిలర్ యామ కవితదయాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ శిక్షణను నిరుద్యోగ యువతులు, మహిళలు సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ రజియాబేగం, తవిటి విజయలక్ష్మి, మురళి, కూసుకుంట్ల స్వప్న, మందుగుల రాణి, సర్దార్ సంతోష్, పోలోజు భవాని, సమత, ప్రమద, సుధాకర్, ఆదిమళ్ల మణిరాజు, చంద్రకళ, శ్వేత, ప్రియాంక, విజయ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వాలని వినతి

నకిరేకల్ : అర్హులైనవారికి రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరుతూ బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నకిరేకల్ తహసీల్దార్ ప్రసాద్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య పాలడుగు నగేష్, తాటికొండ రామ్మూర్తి, చెనగాని రాములు, బుడిగె సైదులు, సీత ఆంజనేయులు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అర్హులైన దళితులకు దళిత బంధు ఇవ్వాలని కోరుతూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు చినేని జానయ్య, లింగయ్య శ్యాంసుందర్‌రెడ్డి, మేడిపల్లి, శివ, లలిత, రమేష్ తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ సీఐ బదిలీ

నల్లగొండ క్రైమ్ : నల్లగొండ ట్రాఫిక్ సీఐగా డేనియల్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన చీర్ల శ్రీనివాస్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. డానియల్ పదోన్నతిపై సీఐగా నల్లగొండకు వచ్చారు. డానియల్ గతంలో నల్లగొండ రూరల్ ఎస్‌ఐగా పనిచేశారు.

సీపీఐ నాయకుడు మృతి

చండూరు : సీపీఐ కొండాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బరిగెల వెంకయ్య (56) బుధవారం మృతి చెందారు. పది రోజుల క్రితం హైదరాబాద్‌లో జరిగిన కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మధ్యాహ్నం హాస్పిటల్‌లో తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, సీపీఐ చండూరు మండల నాయకులు బొడ్డు వెంకన్న, బరిగెల వెంకటేష్, ఊషయ్య, కరీం, కొండాపురం గ్రామ శాఖ కార్యదర్శి సంజీవ, ప్రవీణ్,నవీన్ సందర్శించి నివాళులర్పించారు.

'భగీరథ' కార్మికుల భిక్షాటన

నల్లగొండ టౌన్ : కనీస వేతనాల కోసం పదిరోజులుగా దీక్ష చేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు బుధవారం గడియారం సెంటర్, ఎస్‌పీటీ మార్కెట్‌లో భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ కో చైర్మన్లు జంజరాల శ్రీనివాస్, తిరుగుడు కృష్ణ, బత్తుల వెంకటేష్ మాట్లాడుతూ జీఓ 60 ప్రకారం బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ నెల 6 నుంచి విధులు బహిష్కరించి జిల్లావ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుడుతాల సైదులు, ఎండీ జానీ, నిమ్మనగోటి సీనయ్య, వెంకటమ్మ, వాణి, రాజేశ్వరి, రమేష్, పరమేష్, మహబూబ్, ఫయాజ్ పాల్గొన్నారు.


భిక్షాటన చేస్తున్న కార్మికులు

లింక్ రోడ్ల ఏర్పాటుతో గ్రామాల అభివృద్ధి


నార్కట్‌పల్లి : శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి

నార్కట్‌పల్లి : లింక్ రోడ్లు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో నార్కట్‌పల్లి– అమ్మనబోలు మధ్యలోని పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి చిప్పలపల్లి బీటీ రోడ్డు వరకు, రూ.50 లక్షల నిధులతో నార్కట్‌పల్లి– అమ్మనబోలు మధ్యలోని పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి బాజకుంట బీటీ రోడ్డు వరకు, అక్కెనపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి వారు శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని దాదాపు కోటి రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు వలిగొండ కళమ్మ, సరిత రవీందర్‌రెడ్డి, మదాసు చంద్రశేఖర్, ఎంపీటీసీలు చిరబోయిన సావిత్రికుమార్, ఉంద్ర భాగ్యమ్మ లింగారెడ్డి, అమృతరెడ్డి, పాటి వెంకట్‌రెడ్డి, బత్తిని రమేష్, జీడికల్లు, శ్రీనివాస్ ఉన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నకిరేకల్ : మున్సిపాలిటీలో కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సూచించారు. నకిరేకల్ పట్టణంలో కాలం వారి కుంటపై రూ.4.64 కోట్లతో నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు, ఎర్రకుంటలో రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న వైకుంఠధామం, ముస్లింలకు రూ.కోటి వ్యయంతో షాదీఖానా, రూ.26 కోట్ల నిధులతో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. అన్నిచోట్ల పనులు నాణ్యత ప్రమాణాలతో జరిగేలా అధికారుల చొరవచూపాలని కోరారు. ప్రజాప్రతినిధులు కూడా ఆయా పనులపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ గోర్ల సునీత వీరయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు యల్లపురెడ్డి సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్ తదితరులు ఉన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

చిట్యాల : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. వనిపాకల గ్రామ పరిధిలోని గుమ్మళ్ళబావిలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై సీఎం కేసీఆర్‌కు మద్దతు ఇచ్చేందుకు తాను బీఆర్‌ఎస్ పార్టీలో చేరానని అన్నారు. బీఆర్‌ఎస్‌లో చేరిన తరువాత నకిరేకల్ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టుతోపాటు వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మయాదగిరిగౌడ్, కర్నాటి ఉప్పల వెంకట్‌రెడ్డి, మేడి నర్సింహ, చాపల సతీష్, మేడి ఉపేందర్, బొడ్డు అలివేలు, కొంతం సత్తిరెడ్డి, కూరెళ్ళ లింగస్వామి, మేడి రాజు పాల్గొన్నారు.

లైన్‌మెన్లను విధుల్లోకి తీసుకోవాలి


వినతిపత్రం అందిస్తున్న యూనియన్ నాయకులు

నల్లగొండ : అక్రమంగా సస్పెండ్ చేసిన లైన్‌మెన్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అదేవిధంగా పని చేసేవారికి అక్రమంగా ఇచ్చిన మెమోలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో బుధవారం డీఈ సుధీర్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రతి ఉద్యోగికి బిల్లింగ్ మిషన్, జీరో అండ్ ఎం మెటీరియల్, రెయిన్ కోట్, గ్లౌజ్‌లు, ఎర్త్ రాడ్లు ఇవ్వాలని కోరారు. కిందిస్థాయి సిబ్బంది లేక ఇబ్బందులు అవుతున్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. 15 రోజుల్లో సమస్య పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. జిల్లా కార్యదర్శి ఎస్. వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి శ్రీనివాస్, కార్య నిర్వాహక అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, అదనపు కార్యదర్శి బాలు, జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె


మునుగోడు : పొర్లుదండాలు పెడుతున్న కార్మికులు

మర్రిగూడ : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె బుధవారం 28వ రోజుకు చేరుకుంది. కాగా కార్మికుల ఖర్చుల కోసం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్ ద్వారా అందచేశారు. నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెం జైపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సిద్ధపురం జంగయ్య, కొట్టం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు జమీల్, నజీర్ పాల్గొన్నారు.

మునుగోడు : సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం పొర్లు దండాలు పెడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. రెడ్డిమల్ల యాదగిరి, పందుల నర్సింహ, అరుణ, అచ్చమ్మ, పెంటయ్య, సుదర్శన్, రాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : జీపీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి జీపీ కార్మికులకు నిర్వహించిన శిక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, కందుల సైదులు, గణేశ్, సత్యనారాయణ, సర్వయ్య, ఏల్లేష్, జిల్లా విజయ్, కొంగల నర్సింహ, చంద్రయ్య ఉన్నారు.

నాంపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం ఉరి తాళ్లతో నిరసన వ్యక్తం చేశారు. పీఎస్‌ఎం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కార్మికులు మరియమ్మ, ఈరమ్మ, నర్సమ్మ, లక్ష్మమ్మ, లక్ష్మయ్య, యాదయ్య, స్వామి, అరుణ, పార్వతమ్మ, గణేష్, సబిత తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెలో భాగంగా చిన్నతుమ్మలగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీ పట్టాభి రామచంద్రస్వామి ఆలయంలో దేవుడి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. జిల్లా జేఏసీ కన్వీనర్ కొండ వెంకటయ్య, నరసింహ, షకీల్, శేఖర్, శివశంకర్, ఎల్లయ్య, రమేష్, లింగస్వామి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కేతేపల్లి : మండలకేంద్రానికి చెందిన ఆటో కార్మికుడు పసల ఆరోగ్యం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. దీంతో ఆటో యూనియన్ తరుపున సమకూర్చిన రూ.45 వేలను బుధవారం యూనియన్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు రవి, ఆటో కార్మికులు జగన్, అయితగోని సురేష్, శంకర్, వెంకన్న, మహేష్, గిరి పాల్గొన్నారు.

కనగల్ : బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన కారింగు వెంకటయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పంపిన రూ.10 వేల నగదును బుధవారం ఎంపీపీ కరీంపాష అందజేశారు.

పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలి


నకిరేకల్ : చందుపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మర్రిగూడ : పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, పద్మ అన్నారు. బుధవారం మండలంలోని తిరగండ్లపల్లి, అంతంపేట గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తిరగండ్లపల్లిలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ఐతపాక జంగయ్య, ఏఎన్‌ఎం అరుణ మేరి, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, శ్రీదేవి, శోభ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కట్టంగూర్ : గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద అన్నారు. బుధవారం మండలంలోని అయిటిపాముల హెల్త్ సబ్ సెంటర్‌లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తప్పనిసరిగా పట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ఉన్నారు.

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి, ఉరుమడ్ల, ఏపూరు, వెలిమినేడు గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీలు నిర్వహించారు. ఆరు నెలలు దాటిన చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పి.రోజా, పారిజాత తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్‌లు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునిత, ధనలక్ష్మీ, హంసమ్మ, అంజమ్మ, లలిత, ధనమ్మ, ఇందిర, అరుణ, ఏఎన్‌ఎం పద్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం–1 ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ సిబ్బంది సూర్యకళ, నాగమణి, వీబీకే సంప్రద, శ్రీలత, శ్రీవాణి, లలిత, జానకమ్మ, ఇందిర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మండలంలోని సుంకిశాల గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసునూర్ క్లస్టర్ సూపర్‌వైజర్ శశికళ, ఉప సర్పంచ్ ఎరుకల కవిత, అంగన్‌వాడీ టీచర్ సుమతమ్మ, తల్లులు ఉన్నారు.

మునుగోడు : మండలవ్యాప్తంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. సీడీపీఓ కవిత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : పట్టణంలోని సావర్కర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడ్డుపల్లి లక్ష్మి, ఏఎన్‌ఎం నాతి శిరీషగౌడ్, అంగన్‌వాడీ టీచర్ యాదమ్మ, ఆశ వర్కర్ శైలజ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : అక్కెనపల్లి, బి వెల్లంల గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాదాసు చంద్రశేఖర్, యానాల మాధవి అశోక్‌రెడ్డి, సీడీపీఓ ఆగఅస్ర అంజామ్, సూపర్‌వైజర్లు అంజమ్మ, సరిత, టీచర్లు ప్రభావతి తదితరులు ఉన్నారు.

శాలిగౌరారం : తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండలంలోని చిత్తలూరులో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్ శోభ, వైద్య సిబ్బంది, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పద్మశాలీలకు చట్టసభల్లో ప్రాధాన్యం ఇవ్వాలి

మునుగోడు : పద్మశాలీలకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని పద్మశాలి సంఘం ఆల్ ఇండియా అధ్యక్షుడు కందగట్ల స్వామి రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఈ నెల 3న హైదరాబాద్‌లో నిర్వహించే పద్మశాలీల రాజకీయ గర్జన సభ పోస్టర్‌ను బుధవారం మునుగోడులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ జనాభాలో అధికంగా ఉన్న పద్మశాలీలను అన్ని రాజకీయ పార్టీలు కార్యకర్తలుగానే వాడుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో పద్మశాలీలకు రాష్ట్ర వ్యాప్తంగా 10 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ రావు, బొల్ల శివశంకర్, వనం దుష్యతలత, కమతపు మురళి, శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాసస్ నేత, మిర్యాల మధుకర్, రావిరాల కుమారస్వామి, సింగం గిరి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ


సరుకులు అందజేస్తున్న ఎంపీపీ శ్రీదేవి

నకిరేకల్ : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 40 మంది నిరుపేదలకు నెలకు సరిపడా పౌష్టికాహార నిత్యావసర వస్తువులను నకిరేకల్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు పంపిణీ చేశారు. ఎంపీటీసీలు గాదగోని శ్రీలతకొండయ్య, షేక్ యాస్మీన్‌నయీం. లోడే సాగర్, నర్సింహాపురం సర్పంచ్ మాలే పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం


మీసేవ కేంద్రంలో స్లాట్ బుకింగ్‌కు వచ్చిన దివ్యాంగులు

నల్లగొండ : దివ్యాంగులకు వైకల్య సర్టిఫికెట్లు జారీ చేసేందుకు ప్రభుత్వం సదరం క్యాంపులు నిర్వహించాలని నిర్ణయించింది. దీంట్లో భాగంగా క్యాంపులకు హాజరయ్యేందుకు మీసేవ కేంద్రాల్లో బుధవారం నుంచి స్లాట్‌బుక్ చేసుకోవాలని సూచించింది. దీంతో జిల్లాలోని మీ సేవ కేంద్రాలకు బుధవారం తొలిరోజు దివ్యాంగులు భారీగా తరలివచ్చారు. 11గంటలకు తెరుకునున్న సైట్ కేవలం ఐదు నిమిషాలు మాత్రమే పనిచేసింది. కొన్ని చోట్ల 20 నిమిషాల వరకు పని చేసింది. దీంతో జిల్లావ్యాప్తంగా 60మంది మాత్రమే ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోగలిగారు. ఆ తర్వాత సైట్ బంద్ అవ్వడంతో నిరాశతో వెనుదిరిగారు. ప్రతినెలా స్లాట్‌బుక్ చేసుకోమనడం, మీసేవ కేంద్రాలకు వెళితే ఒక్కరిద్దరికి మాత్రమే స్లాట్‌బుక్ అవుతుండడంతో నెలల తరబడి దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

నల్లగొండ రూరల్ : విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు హాస్టల్ విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకుల విద్యాలయాలు పెంచాలని, ప్రైవేటు యూనివర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలని, విద్యార్థులకు ఆరోగ్య కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ్ నరేష్, రామన్న, మహేష్, సురేష్, శంకర్, మణికంత, లక్ష్మణ్ పాల్గొన్నారు.